

ఉత్సాహంగా న్యూమాంక్స్ కుంగ్ ఫూ కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని రెయిన్ స్కూల్ ఆవరణలో శనివారం న్యూమాంక్స్ కుంగ్ ఫూ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. న్యూమాంక్స్ కుంగ్ ఫూ సౌతిండియా చీఫ్ ఇన్ స్ట్రక్టర్ కనకం యాదవ్ బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు ఎగ్జామినర్ గా వ్యవహరించారు. గ్రేడింగ్ పరీక్షలో 12 మంది విద్యార్థులకు ఎల్లో, ఆరెంజ్ ముగ్గురు, ఆరెంజ్ టూ గ్రీన్ బెల్టు ముగ్గురు, బ్రౌన్ బెల్టు ఇద్దరు సాధించారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో పీపీ బెక్కం జనార్దన్, జిల్లా న్యూమాంక్స్ కుంగ్ ఫూ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ప్రభాకర్ ఇన్ స్ట్రక్టర్లు భరత్, రాఘవేందర్ గౌడ్, షాఫిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న టిఆర్ఎస్

మిడ్జిల్ : పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దీస్తారని జడ్చర్ల నియోజకవర్గం నాయకురాలు బాల త్రిపుర సుందరి జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్ టిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కావాలి నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ఉపసర్పంచ్ రాములు, మండల ఉపాధ్యక్షులు రాములు, వెంకట్ రెడ్డి, రామకృష్ణ ,వాసుదేవ్ ,జంగయ్య , అంజి,ప్రేమ, మల్లేష్ , నరేష్ ,శీను ,ఎల్లన్న,శేఖర్ , సాదగ్, దేవేందర్ ,లక్ష్మణ్, యాది, నవీన్ ,హరికృష్ణ, అరవింద్, నరేష్ చారి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కాక పుట్టిస్తున్న రాజకీయాలు

- ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ మారుతున్న రాజకీయ సమీకరణలు
- ముఖ్యమంత్రి మంత్రులు, ఎమ్మెల్యేల, పర్యటనలు
- సుడిగాలి పర్యటనలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు





ఫైల్ ఫోటోలు

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో ఆరు నెలల్లో ఎన్నికలు రాబోతుండగా రాజకీయ పార్టీలు ప్రజల మనసులను తూర్పుకోవడానికి సిద్ధమవుతున్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్‌కు ఉమ్మడి జిల్లాలో ఎదురుగాలి వీస్తోంది. కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, గద్వాల, నారాయణపేట నియోజకవర్గాలలో అధికార పార్టీకి ప్రతికూల వాతావరణం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చే అవకాశాలున్నాయి. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు రంగంలోకి దిగుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 సీట్లలో గెలవాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు తాము అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, పింఛన్లు, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధాన పట్టణాలలో ఇప్పటికే ఎన్నికల వాతావరణం నెలకొంది. ఇచ్చిన హామీలను అమలు చేశామని చెబుతూనే హామీలు ఇవ్వని అనేక పథకాలను అమలు చేశామని చెబుతున్నారు. ప్రతిపక్షాలు మాత్రం ప్రజా సమస్యలను గారికి వదిలి మైనింగ్ ఇసుక మట్టి మాఫియా తో ప్రజాప్రతినిధులు కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

మొన్నటి వరకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో బిజెపి రెండో స్థానంలో ఉందనే ప్రచారం జరిగింది. కర్ణాటక లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ సాధించడంతో బిజెపి మూడో స్థానానికి పడిపోయింది. రెండో స్థానంలో కాంగ్రెస్ ఉంది. సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్నారు. గురువారం జడ్చర్ల లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుకిందర్ సింగ్ సైతం రాష్ట్ర రాజకీయాలు జిల్లా రాజకీయాలపై మాట్లాడారు. హాత్ సే హాథ్ జోడో రాహుల్ గాంధీ పాదయాత్రను జిల్లాలో విజయంగా ముగించారు. ఏ చిన్న కార్యక్రమంలో కాంగ్రెస్ వాళ్లు విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. ఇక రెండో స్థానంలో ఉన్నది క్రమంగా మూడో స్థానానికి దిగజారింది. ముఖ్యంగా మత విధానాలు అంటేనే ప్రజలు చీదరించుకుంటున్నారు. ముఖ్యంగా బిజెపి విధానాల పట్ల లౌకికవాదులు ముస్లింలు మేధావులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇక బీఎస్పీ జన సైన్యం తెలంగాణ జన సమితి ఒంటి పార్టీలు అధికార పార్టీపై నిప్పులు జరుగుతున్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ కేంద్ర బిజెపి విధానాలు వల్ల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం ఉండడం లేదు. అందుకే ఈసారి కాంగ్రెస్ టిఆర్ఎస్ ఏతర పార్టీల వైపు ప్రజలు చూస్తున్నాయి.

ఉద్యమాల వైపు వామపక్ష పార్టీలు ముందడుగులో ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఎండ గడుతూనే కేంద్రంలో అధికారులు ఉన్న బిజెపి పార్టీని ఓడించాలన్న లక్ష్యంతో ముందుకు కదులుతున్నాయి. ముఖ్యంగా సీపీఐ(ఎం), సీపీఐ న్యూ డెమోక్రసీ పార్టీలు ప్రజా సమస్యల ఎజెండాగా కృషి చేస్తున్నాయి. కేంద్రంలో అనుసరిస్తున్న మొదటప్ప విధానాలకు వ్యతిరేకంగా పోరుకు సిద్ధం అవుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరును సైతం ఎండ కడుతున్నారు.



జూన్ 6న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించనున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు జడ్చర్ల అచ్చంపేట పట్టణాల లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రులను ప్రారంభిస్తున్నారు. చిన్న అకేషన్లను సైతం జార విడు చుకోవడం లేదు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెబుతూ ప్రజల్లోకి వెళుతుంటే.... ప్రతిపక్షాలు మాత్రం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుగు ప్రజలలోకి వెళుతున్నాయి. కాంగ్రెస్, డీఎస్పీ,బీజేపీ ఉనికి కోసం పాటుపడకుండా వామపక్షాలు మాత్రం ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండగా ఉద్యమ బాట పడుతున్నాయి.

క్రియాశీలకంగా ప్రధాన నాయకులు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పార్టీలలో కీలకంగా పనిచేస్తున్న వారు ఉన్నారు. ముఖ్యంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు టిఆర్ఎస్ పార్టీకి దూరమయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. మరో నాయకుడు ఎమ్మెల్సీ కూచు కల్లా దామోదర్ రెడ్డి కుమారుడు డాక్టర్ గా హైదరాబాదులో ఉన్నారు. టీఆర్ఎస్ లో ఇమ్మడ లేక కాంగ్రెస్ కండువా కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారు. పుల వెంకటేష్ గోలి శ్రీనివాస్ రెడ్డి , బాలాజీ సింగల్ సైతం ఈసారి కల్వకుర్తి నుంచి బరిలో నిలవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వనపర్తి నియోజకవర్గం లోను జడ్పీ చైర్‌పర్సన్ లోకనాథ్ రెడ్డిలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. మరో వారం రోజుల్లో ఏ పార్టీలో చేరుతారు అన్నది తెలుస్తుంది.

జూన్ 8న రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్

నవతెలంగాణ- మహమ్మదాబాద్

జూన్ 8న రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ యువత క్విజ్ పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గాదిర్యాల్,ఎలికి చెరువు తండా,నంచర్ల, జూలపల్లి, దేశయిపల్లి, మొకార్లబాద్, మహమ్మదాబాద్ ఆయా గ్రామాలలో రాజీవ్ గాంధీ రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సరూర్ నగర్ లో యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా, యువశక్తిని మేల్కొల్పే లక్ష్యంతో జూన్ 18 జరిగే రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషను విజయవంతం చేయాలని గ్రామాల యువకులకు సూచించారు. ఆసక్తి గలవారు 16 నుండి 35 సంవత్సరాల ఉన్న యువతి ,యువకులు 17 తేదీన రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలో బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు,మండల యువ నాయకుడు లక్ష్మీకాంత్ రెడ్డి,ముకుందం, విష్ణువర్ధన్ రెడ్డి,గోపాల్ రెడ్డి, జూలపల్లి రాములు, తుప్పలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ కాదా ?: కాంగ్రెస్



మహబూబ్‌నగర్ : ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ ప్రభుత్వం కాదా అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జడ్చర్ల బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నారా అని జిల్లా మంత్రులకు ఆయన సవాలు విసిరారు. వాస్తవాలను పిల్లలమర్రి సాక్షిగా చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని వారు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను రూపకల్పన చేసి అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. జూరాల, కోయిల్ సాగర్, నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి ప్రాజెక్టులను ప్రారంభించి పూర్తి చేసింది కూడా మా పార్టీ అని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిదేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన పథకాలకు రంగులు వేసి గొప్పలు చెప్పుకోవడం అభివృద్ధి కాదని వారు అన్నారు. మీ పార్టీ హాయంలో ఏకైక ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకమని వారు గుర్తు చేశార. పదేళ్లు కావస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెత మాదిరిగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పరిస్థితి ఉందని వారు తెలిపారు. ఇప్పటికీ 60 శాతం పనులు కూడా పూర్తి కాలేదని మరోసారి ప్రారంబి .స్తామంటూ జిల్లా ప్రజలను మోసం చేసేందుకు ముందుకు వచ్చారని వారు అన్నారు. అభివృద్ధిపై ఎక్కడా ఏ వేదిక పైన నైనా చర్చకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వసంత ,సాయిబాబా, రాఘవేందర్, రాజు పాల్గొన్నారు.

పెండింగ్ రుణాలను చెల్లించాలి



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండలంలోని మహిళా సంఘాల గ్రూపులో తీసుకున్న రుణాలను పెండింగ్ లేకుండా వాయి దాల పద్ధతిలో సకలంలో రుణాలు చెల్లించా లని డీపీఎం సలోమి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని గ్రూప్ సభ్యులు తీసుకున్న రుణాలు చెల్లింపు పై విచారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. డ్వాక్రా గ్రూపులో రుణాలు తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు రికవరీ ఎంత చేశారని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది మహిళా సంఘాల సభ్యులు ఒక్క వాయిదా కూడా చెల్లించలేదని విచారణలో తేలిందిని ఆమె తెలిపారు.యాగోస్, దస్తగిరి, మదీనా ఈ మూడు మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు చలింపులో పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘ సభ్యులు చెల్లింపు పూర్తి చేసుకోవాలని తెలిపారు. మండలంలోని మహిళా సంఘాలలో గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాలు చెల్లింపు జాప్యం జరగడం వల్ల లేనిపోని ఆరోపణలు వస్తున్నాయని విచారణలో తెలిపారు. మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తేనే మహిళా సంఘాలు అభివృద్ధి లోకి వస్తాయని తెలిపారు. మండలంలోని మరో సంఘాలు కూడా రికవరీలో వెనుకబడి ఉన్నాయని వాటికి కూడా విచారించి రుణాలు సకలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలోఎపిఎం సునీత,వివోఏలు మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో దూకి యువతి ఆత్మహత్య

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

చెరువులో దూకి యువతీ ఆత్మహత్య చేసుకున్న ఘటన నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 13 బహార్ పేట వీధిలో శనివారం చోటుచేసుకున్నది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 13 బహార్ పేట వీధికి చెందిన యశోద (19). యశోద తండ్రి సాయప్ప ఇదివరకే మరణించాడు. తల్లి మాణిక్యమ్మ తో ఉంటూ జీవనోపాధి సాగించేవారు. వీరికి మొత్తము ఐదుగురు అమ్మాయిలు ఒక కుమారుడు ఉన్నారు. అందులో నలుగురు అమ్మాయిల పెళ్లిళ్లు అయినవి. కుమారుని పెళ్లి కూడా అయ్యాయి. చిన్న కూతురు యశోద కు పెళ్లి సంబంధాలు వెతుకుతున్న సమయంలో కడుపులో నొప్పి భరించలేక చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నారాయణపేట పట్టణ శివారులోని కొండారెడ్డిపల్లి చెరువులో దూకి మరణానికి పాటుపడింది. శనివారం తెల్లవారుజాము నుంచి ఇంటిలో యశోద కనిపించకపోవడంతో తల్లి మాణిక్యమ్మ, అన్నయ్య చుట్టుపక్కల వెతకటం ప్రారంభించారు. ఎక్కడ కనిపించకపోవడంతో చెరువు పక్కన పోలాలు ఉండటంతో పొలానికి వెళ్ళిందేమోనని అనుమానంతో అక్కడ వెళ్లి చూడగా చెరువు గట్టుపై సెల్ఫోన్ ఉండటంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రహించారు. ఈ యొక్క విషయం స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చెరువు దగ్గరకు చేరుకున్న తర్వాత శవాన్ని బయటకి లాగి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబీకులకు అప్పగించారు.దీంతో బహార్ పేటలోవిషాదఛయాలు నెలకొన్నాయి.

వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవానికి బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రం నుండి బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు జడ్చర్ల నియోజకవర్గంలోని 100 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి బయలుదేరుతున్న రాజాపూర్ మండల్ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆస్పత్రి



- తెలంగాణ రాష్ట్ర పథకాలను దేశం అనుసరిస్తున్నది
- కేసీఆర్ హయాంలో పాలమూరు జిల్లాలో వలసలు వాపాస్ వస్తున్నారు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి ప్రభుత్వ వైద్య కళాశాలను మహబూబ్ నగర్‌లో ఏర్పాటు చేశామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీర్ హరీష్ రావు అన్నారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం కేంద్రంలో 30 కోట్ల రూపాయలతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జడ్చర్ల వంద పడకల ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ముఖ్యంగా ఎమర్జెన్సీ, ఐసీయూ, డయాలసిస్, గైనిక్, పీడియాట్రిక్ ,ఐసి యు వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక మొట్టమొదటి వైద్య కళాశాల మహబూబ్‌నగర్ కు వచ్చిందని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 5 జిల్లాలకు 5 మెడికల్ కళాశాలలు, ప్రతి నియోజకవర్గంలో 500 పడకల ఆసుపత్రులు రానున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రం సాధించిన తర్వాత కెసిఆర్ హయాంలో గత సంవత్సరం 8 మెడికల్ కళాశాలలు, ఈ సంవత్సరం 9 మెడికల్ కళాశాలలు వచ్చాయని, స్వతంత్రం వచ్చినప్పటి నుండి 70 ఏళ్ల వరకు 20 మెడికల్ కళాశాలలు ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 55 పెరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అచ్చంపేట, అలంపూర్, కొల్లాపూర్, కొడంగల్ ,షాద్‌నగర్ నియోజకవర్గం కేంద్రాలలో వంద పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రులు ఉన్నాయని ,మహబూబ్నగర్ జిల్లాకు ఫిషరీస్ కళాశాల తో పాటు వ్యవసాయ కళాశాల కూడా వచ్చిందని, ప్రాజెక్టులు పూర్తి అయితే జిల్లా సస్యశ్యామలమవుతుందని ,పాలమూరు నుండి గతంలో వలస వెళ్లిన వారు ఇప్పుడు తిరిగి వాపస్ వలస వస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, మెడికల్ కళాశాలలు, కంటి వెలుగు ,పెన్షన్ వంటి పథకాలను దేశం అనుసరిస్తున్నదని, త్వరలోనే పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి వచ్చే జూలై, ఆగస్టు నాటికి సాగునీటిని అందిస్తామని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందని ఇల్లే లేదని మంత్రి స్పష్టం చేశారు. నవాబ్ పేటకు ముప్పై పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడం జరుగుతున్నదన్నారు. 70 ఏళ్లలో జిల్లాలో 30 హాస్టళ్ల





కూడా లేవని, ఇప్పుడు వాటి సంఖ్య 110 కి చేరిందని, మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజు తాగునీరు అందిస్తున్నామని, హాస్పిటల్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతి జిల్లాకు వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, దేశంలో 50% పైగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ప్రాజెక్టులను పూర్తయితే నెంబర్ వన్ స్థానంలో ఉంటామని అన్నారు. రెండు లక్షల నుండి 8 లక్షలు ఎకరాలు సాగు చేసే స్థాయికి వచ్చామని, దేశంలోనే ఇన్నిపథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, జిల్లా నుండి 100శాతం పేదరికం నిరక్షరాస్యత, అసమానతలు తొలగిస్తామని తెలిపారు. అనంతరం జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జడ్చర్లను అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. 100 పడకల ఆసుపత్రిలో ఐసీయూ తో పాటు ఎమర్జెన్సీ , డయాలసిస్ వంటి సౌకర్యాలని కల్పించామని, పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని, సోమవారం నుండి వందపడకల ఆస్పత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని, తెలంగాణ రాకముందు జడ్చర్ల ఎలా ఉందో, ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని సబ్ సెంటర్లను పల్లెదవకానలుగా చేసి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య, జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, ఎస్పీ కే. నరసింహ, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాలియనాయక్, టిఎస్ ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ,డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రవీందర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వరి ధాన్యం పరిశీలిలన

నవతెలంగాణ -మహమ్మదాబాద్



గాదిర్యాల్ గ్రామంలో ఐకెపి ఏర్పాటు చేసిన వరి కొను గోలు కేంద్రాన్ని శనివారం పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు కొందరు మాట్లా డుతూ అరుగాలం పండించిన పంటను ప్రభుత్వం గిట్టుబాటు ధరల ఇచ్చి వడ్లు కొనుగోలు చేస్తే రైస్ మిల్ యజమానులు క్వింటాల్ కు 6 నుంచి 7 కిలోలు కట్ చేసి రైతులను నిట్టనిలువున ముంచుతున్నారని వాపోయారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను పండించిన పంటను ఇంత తరుగు తీస్తుంటే ప్రభుత్వంగానీ, అధికారులుగాని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, లక్ష్మీకాంత్ రెడ్డి,ముకుందం, గోపాల్ రెడ్డి,సందొళ్ళ సదానందం, జూలపల్లి రాములు తదితరులు రైతులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ -వీపనగండ్ల

వీపనగండ్ల గ్రామ ఉపసర్పంచ్ మధుగని పెద్ద రాముడు సతీమణి కృష్ణమ్మ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శనివారం సాయంత్రం మృతురాలి ఇంటికి వెళ్లి, మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట ఎంపీపీ కమలేశ్వరరావు, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, నాయకులు ఎత్తం బాలస్వామి, ఏటూరు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టుల హితమే మా అభిమతం

- 100 కోట్ల నిధిని ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ ది
- ఇండ్ల పట్టాల పంపిణీ
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : జర్నలిస్టులకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని... వారి సంక్షేమం కోసం రూ.100 కోట్ల నిధి ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని... రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా మహబూబ్ నగర్ జర్నలిస్టులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని చెప్పిన ప్రకారంగా... అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో 155 మంది జర్నలిస్టులకు ఇంటి పట్టాలను మంత్రి సతీ సమేతంగా హాజరై అందజేశారు. ఈ సంద ర్భంగా జర్నలిస్టులను దూషించి మంత్రి ప్రసంగించారు... తాను కూడా జర్నలిజం చది వానని.. జర్నలిస్టుల కష్టాలు, బాధలను దగ్గర నుంచి పరిశీలించానని తెలిపారు. నిత్యం జరిగే సంఘటనలు, వార్తలను, విశేషాలను, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తమ పత్రికలు, టీవీ ఛానళ్ల ద్వారా ప్రపంచానికి తెలిసేలా చేసే జర్నలిస్టులకు సొంత ఇంటి కల అనేది ఎంతో కష్టంతో కూడుకున్నదని అన్నారు. వారికి సొంత ఇంటిని అందజేసి వారంతా కుటుంబంతో సంతోషంగా ఉండేలా తమ వంతు సహకారం అందించేందుకు ఇండ్లు కేటాయించి అండగా నిలుస్తున్నా మన్నారు.అచ్చంపేటకు చెందిన ఓ జర్నలిస్టు అనారోగ్యంతో హాస్పిటల్లో చేరగా ప్రభుత్వం 30 లక్షల వరకు ఖర్చుపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఎనుగొండ, మౌలాలి గుట్ట వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలకు సమీపంలో బైపాస్ రోడ్డు వస్తుందని, అక్కడ ఓ పెద్ద కమ్యూనిటీ హాల్ కూడా నిర్మిస్తామని తెలిపారు. పాఠశాలతో పాటు ఇతర మౌలిక వసతులన్నింటిని కల్పిస్తామన్నారు. ఆదర్శ వంతంగా జర్నలిస్టు కాలనీని తీర్చిదిద్దుతామన్నారు. అమర రాజా పరిశ్రమ, ఐటీ పార్క్ నుంచి జర్నలిస్టు కాలనీకి నేరుగా చేరుకునేలా రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజల సహకారం ఉంటే ఊహించని విధంగా అభివృద్ధి చేస్తామని, కొత్తగా పరిశ్రమలు తీసుకువస్తామని తెలిపారు. ప్రస్తుతం 155 మంది జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించామన్నారు. ఇంకా ఎవరికైనా మిగిలి పోయి ఉంటే వారందరికీ కూడా కేటాయిస్తామని ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు సీనియర్ జర్నలిస్టులు, ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకుడి అభినందనలు



మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా పెద్ద మొత్తంలో మహబూబ్ నగర్ జిల్లాలో మంత్రి విరసనోళ్ల శ్రీనివాస్ గౌడ్ జర్నలిస్టులకు ఇండ్ల పట్టాల పంపిణీ చేశారనీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ మంత్రి కి అభినందనలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మంత్రి ఫామ్ హౌస్‌లో శనివారం 155 మంది స్థానిక వర్కింగ్ జర్నలిస్టులకు శనివారం మంత్రి శ్రీనివాస్ గౌడ్ రెవెన్యూ అధికారుల సమక్షంలో ఇండ్ల పట్టాల పంపిణీ చేశారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ మంత్రిని సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు శ్యాముల్ సుందర్, రమాకాంత్ రెడ్డి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

వీపనగండ్ల : అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) గోవర్ధనగిరి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గోవర్ధనగిరి గ్రామంలో అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇండ్లు నిర్మించుకున్న వారికి మూడు లక్షలు చెల్లించాలని, గ్రామంలో జూరాల ఆయకట్టు రైతులకు కాలువ వెంబడి బాటలు సరిగా లేకపోవడంతో దాన్యం తరలించడానికి రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆయకట్టు రోడ్లు మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా ఉన్నత పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పాఠశాలలోకి విష సర్పాలు రావడం జరుగుతుందన్నారు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురి కావడం జరుగుతుందని పాఠశాలకు కాంపౌండ్ వాల్ మంజూరు చేయాలని కోరారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఎండి, మహబూబ్బాషా పాల్గొన్నారు

కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -ఆత్మకూర్



పట్టణంలోని మున్సిపల్ కమిషనర్‌గా కొత్తగా వచ్చిన నాగరాజుని కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వ కంగా కలవడం జరిగింది .ఈ సందర్భంగా కమిష నర్ కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో టౌన్ మైనార్టీ అధ్యక్షుడు జబ్బర్ ,బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల రఘు, మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నిరంజన్ ,మండల కార్యదర్శి మొబైల్ కాజా, పిన్నించర్ల కృష్ణ ఉన్నారు.

ప్రజల చమట చుక్కల నుండి పాట పుట్టింది..!

- ప్రముఖ వాగ్గేయకారుడు కవి జయరాజు
- అట్టహాసంగా ప్రారంభమైన 'పాటకు పట్టాభిషేకం'



నవ తెలంగాణ- వనపర్తి

పొద్దస్తమానం కూలినాలు చేసి పనిచేసే రైతులు, ప్రజల రైతులు కూలీలు కార్మికుల చెమట చుక్కల నుండి పాట పుట్టిందని ప్రముఖ వాగ్గేయకారుడు, కవి జయరాజు అన్నారు. శనివారము వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్లో పట్టాకుపట్టాభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ సభకు నిర్వాహక అధ్యక్షులు డి. కృష్ణయ్య అధ్యక్షత వహించారు..తెలంగాణ సాహితి ,ప్రజానాట్యమండలి, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో



జరిగిన ఈ పాటకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన హాజరైన జయరాజు మాట్లాడుతూ పాట ప్రకృతిలోని మానవ సంబంధాలను పెంపొందిస్తుందని, ప్రకృతిని అనుసరించే మానవ జీవితాలు ఉంటాయని అన్నారు .కూలీలు పనిచేసేటప్పుడు తమ నోళ్ళ నుండి ఆశువుగా వచ్చిందే పాట అన్నారు .పాట జనచైతన్యాన్ని కదిలిస్తుందన్నారు. పాట వల్ల విప్లవాలు వచ్చాయని, పాట వల్ల రాష్ట్రాలు ఏర్పడ్డాయని అన్నారు .పాట ప్రజల కోసం ఉండాలని ప్రజల కోసమే కవిత్వం రాయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి మాట్లాడుతూ చెమట చుక్కలు చిందించండి రాల్చందే పని జరగదు అన్నారు. చెమట చుక్కల ధారపోసేటప్పుడు పాట పుట్టింది అన్నారు పాట ప్రజల జీవితాలను మేల్కొలిపే విధంగా ఉండాలని ప్రజలలో మానవ సంబంధాలను పెంపొందించే విధంగా ఉండాలన్నారు. కలిసి మెలసి బతుకుతున్న ప్రజల్లో విభేదాలు సృష్టిస్తూ కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు .జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సంక్షేమం కాంక్షించే పాట, కవిత్వము గొప్పదని అలాంటి రచయితలను , గాయకులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని దాదాపు 100 మందికి పైగా గాయకులు హాజరై తమ పాటలు వినిపించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు వేముల ఆనంద్ కట్టా నరసింహ, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్, ప్రజావైద్యశాల ప్రముఖ డాక్టర్ మురళీధర్ ,జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్. తెలంగాణ ప్రజల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ గుప్తా, తో పాటు జానపద కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు డప్పు స్వామి, మెసేజ్ నిర్వాహకులు గంధం నాగరాజు, రాజా రామ్ ప్రకాష్ చీర్ల నాగేంద్రము కాకమాంజనేయులు భూరోజు గిరిరాజాచారి తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా గాయకులు అద్భుతమైన కళా ప్రదర్శన నిర్వహించారు. డప్పు డప్పులు కామ సంగీత వాయిద్యాల మధ్య తమ గీతాలను అలపించారు. శ్రోతలు అలరింప చేశారు.



ప్రతిభ క్రీడాకారులకు ప్రోత్సాహం

నవతెలంగాణ వీపనగండ్ల

సీఎం కప్ క్రీడా పోటీల్లో ఫుట్బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు వీపనగండ్ల క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇదే విభాగంలో ఇటీవల జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం దక్కించుకొని ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న దీపనగండ్ల క్రీడాకారులు తులసి లోకేష్ లకు మండల బి ఆర్ఎస్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్ తనయుడు శివ యాదవ్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ 5000 రూపాయల నగదును అందజేశారు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటి వీపనగండ్లకు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన క్రీడాకారులకు సూచించారు.

బాధితులకు ఎల్ఓసీని అందజేత

నవతెలంగాణ -పెద్దమందడి

పెద్దమందడి మండల పరిధిలోని మనగిళ్ల గ్రామానికి చెందిన హరిజన్ సువర్ణకు హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన ఆపరేషన్ నిమిత్తం గ్రామస్తుల నుండి విషయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలుసుకున్నారు. శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో బాధిత కుటుంబానికి 250000 రూపాయల ఎల్వోసి నీ అందజేశారు. అడిగిన వెంటనే బాధితులకు ఎల్ఓసీని అందజేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారికి మణిగిల్ల గ్రామ ఉపసర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా

- వనపర్తి జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి.

నవతెలంగాణ వనపర్తి రూరల్

నేను బీఆర్ఎస్ లోనే కొనసాగుతానని కొత్త జిల్లాల ఆవిర్భావం తర్వాత వనపర్తి మొదటి జడ్పీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినందువల్ల మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపి ఆదర్శవంతమైన జడ్పీ పాలకవర్గం అన్న పేరును తీసుకొస్తానని వనపర్తి జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తన చాంబర్ లో ఏర్పాటుచేసిన విలేకర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాచార లోపం వల్ల నె మంత్రి నిరంజన్ రెడ్డికి తనకు గ్యాప్ ఏర్పడిందని, అందువల్ల తాను రెండు నెలల క్రితం బీఆర్ఎస్ కు రాజీనామా చేయడం జరిగిందని, అప్పటినుంచి ఏ ఇతర రాజకీయ పార్టీలో చేరకుండా తటస్థంగా ఉన్నానని ఆయన అన్నారు. వనపర్తి జడ్పీ తొలి పాలకవర్గాన్ని ఆదర్శవంతంగా నిలబెడదామని సహచర జడ్పీటీసీ సభ్యులందరి కోరిక మేరకు బీఆర్ఎస్ నాయకులు మిత్రులతో జరిగిన చర్చలతో కేవలం సమాచార లోపం వల్లే తమకు విభేదాలు తలెత్తడం జరిగిందని గుర్తించామన్నారు. అందుకోసం వీటన్నింటిని పక్కకు పెట్టి ఎప్పటికీ పార్టీలోనే ఉంటూ మంత్రి సహకారంతో జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. తాను పార్టీకి రాజీనామా చేసిన ఈ రెండు నెలల్లో ఏ ఒక్కరోజు పార్టీనిగానీ మంత్రి నిరంజన్ రెడ్డిని గాని ఎక్కడ విమర్శించలేదని ఆయన గుర్తు చేశారు. ఇకనుంచి బీఆర్ఎస్ లోనే సంపూర్ణంగా కొనసాగుతానని జడ్పీ చైర్మన్ లోక నాథ్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు కోటేశ్వర్ రెడ్డి, ఎర్ర శీను, నందిమల్ల శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓ ల సమావేశం. ..

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల తహసీల్దార్ కార్యాలయం నందు శనివారం ఎలక్షన్ కమిషన్ సూచనలు ప్రకారం రెండో విడత స్పెషల్ సమ్మర్ వర్షన్ గురించి బిఎల్ఓ(,బూత్ లెవెల్ ఆఫీసర్స్) లకు తహసీల్దార్ సింధుజ వివరించారు. తేదీ ఒకటి 01.10.2023 ఓటరు జాబితా శుద్ధి చేయు(నవీకరణ) చేయుట. 25.052023 నుంచి 23. 6 .2023 వరకు బిఎల్వోలు డోర్ టు డోర్ తిరిగి ఓటర్ జాబితా సవరణ చేయాలని తెలిపారు. రీసన్రైజేషన్ ఆఫ్ ఎలక్ట్రోరోల్ తేదీ 25.6 .2023 నుంచి 24. 7. 2023 వరకు నిర్వహించాలన్నారు. అదేవిధంగా డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ 25.07.2023 నుంచి 31 .7. 2023 వరకు ఉంటుందన్నారు. అదేవిధంగా రెండో శనివారాలు, రెండు ఆదివారాలు ప్రత్యేక నమోదు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే తుది జాబితా 4-10-2023 న ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తహసీల్దార్ చాణిక్య ,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జయమ్మ, నర్సింలు ,టైపిస్టు నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సరైన పనులలో నిఘా ఏదీ?

నవతెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల కేంద్రంలో కిరణాల షాపు ముందు " మోరి కాల్వలో " ప్రవహించే చెత్త చెదారం ఎక్కడ ఎక్కడ నుంచో రావడంతో ఎక్కడికి అక్కడ జామావ్వడంతో కిరాణా షాప్ కి వొస్తున్నా కస్టమర్లకి దుర్వాసన కు గురవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ మధ్య మున్సిపాలిటీలు వాళ్ల మోరి కాలువలు శుభ్రం చేసే టైంలో పైన చెత్త చెదారం తీసేసి వెళ్ళి పోతున్నారు. కానీ అడుగున చెడిన వొండు మడ్డి అలాగే ఉంటుందన్నారు. దీనివల్ల మధ్యాహ్నం వేళలో దుర్వాసన భయంకరంగా వస్తుందన్నారు. మోరి కాలువలో ఎప్పుడు కప్పుడు పరిశుభ్రతంగా చేయాలని కోరారు..

దళితవాడలోని సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ

నవతెలంగాణ -ఆత్మకూరు

అమర చింత పట్టణంలోని 5వ వార్డు దళిత కాలనీలో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ వివక్షత చూపిస్తుందని,సీపీఐ, ఏఐఎఫ్ఐ నాయకులు భాస్కర్, కుతుబ్ ఆరోపించారు. శనివారం దళిత కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని నెలలుగా సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయాయని, మున్సిపాలిటీలోనీ అన్ని సామూహిక మరుగుదొడ్లు నిర్మాణమై నెలలు గడుస్తున్న, ఇక్కడ నిర్మాణానీ కి నోచుకోవడం లేదని, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.కాలనీలో మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని కావున మున్సిపల్ అధికారులు ఇక్కడ మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అబ్రహం, శ్యాంసుందర్ ,రవీందర్ ,ఎర్రన్న, సౌలు దళిత కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్ ప్రారంభం

కొత్తకోట : పొడి చెత్తను మున్సిపాలిటీ అందించిన చెత్తబుట్టల ద్వారా.. వార్డుల వారీగా మేము ప్రారంభిస్తున్న ఆర్ఆర్ ఆర్ సెంటర్లకు అప్ప జెబితే..డంపింగ్ యార్డ్‌కు పంపించి రైతులకు,ప్రజలకు ఉపయోగపడే ఎరువులను తయారు చేసి ఉపయోగంలోకి తీసుకొస్తామని కమిషనర్ జే శ్రీనివాస్ అన్నారు. శనివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 15వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ సూచన మేరకు మేరా లైఫ్..మేరా స్వచ్ఛ ష హెర్ (నా జీవితం.. నా పరిశుభ్ర పట్టణం) కార్యక్రమాన్ని ప్రారంభించి ఆర్ఆర్ఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీధర్,మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,15వ వార్డుకు చెందిన షకీల్,లాబాన్, ఫస్సి,ఖాజా నవాజ్,ఆర్పీ స్వప్నతో పాటు వార్డుకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికులు ఆరోగ్య పట్ల శ్రద్ధ తీసుకోవాలి

రేవల్లి : మండల గ్రామ పంచాయతీలో ఉదయం 9.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు,కార్మికుల సంక్షేమ మండలి ,జిల్లా లేబర్ కార్యాలయం ఆధ్వర్యంలో కార్మికులకు శనివారం రేవల్లి మండల గ్రామ పంచాయతీలో ముందస్తుగా ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ టెస్ట్‌లో " ఊపిరితిత్తుల పనితనం, గుండె పరీక్ష,మూత్ర , రక్త పరీక్షలతో పాటు, వైద్యుల పర్య వేక్షణలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ పి, నరేష్ క్యాంప్ కోఆర్డినేటర్ బి, భాస్కర్, గ్రామ సర్పంచ్ గౌతమి, ఎంపీపీ బంకల సేనాపతి పాల్గొన్నారు.

జీపీ వర్కర్లకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

వనపర్తి : గ్రామపంచాయతీలో పనిచేసే వర్కర్లకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ జేఏసీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సదస్సు వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ భవనంలో గ్రామ పంచాయతీ యూనియన్ సిఐటియు ఐఎఫ్టియుసి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు టి నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని



రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. వారాంతపు సెలవులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామ పంచాయతీలలో కేటగిరిలుగా వేతనాలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సఫారీ అన్న నీకు సలాం అంటూ ప్రధానమంత్రి నుండి ముఖ్యమంత్రి వరకు అభినందించారు తప్ప, వారి బాగోగుల గురించి పట్టించుకున్న పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ పంచాయతీ జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 15 నుండి సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎస్ కురుమూర్తి, జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి వివి నరసింహ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్, సాంబశివుడు, గణేష్, రాజు, హనుమంతు, కుర్మయ్య, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మోష, ఆంజనేయులు, శివశంకర్, కొండన్న, దేవన్న, బాలకృష్ణ చారి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మ మహేష్, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు బాలకృష్ణ చారి, గోవిందమ్మ, హనీపు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

మిషన్ లైఫ్ పై ఇంధన సంరక్షణ పై అవగాహన

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు ఆర్డీవో కార్యాలయం నందు మిషన్ లైఫ్ పై ఇంధన సంరక్షణ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా సిబ్బంది డీఎంసి బాలరాజు, టిఎస్ఆర్ఈ డిసిఓ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మేనేజర్ జె ఎస్ ఎన్ మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి వారికి టీఎస్ ఆర్ఇడిసిఓ ఆధ్వర్యంలో ఎల్ఈడి బల్బులను ఇవ్వడం జరిగినదని జిల్లా మేనేజర్ జె సత్యనారాయణ మూర్తి తెలిపారు.

పద్మ అవార్డుకు

అర్హులైన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వివిధ రంగాలలో విశిష్ట కృషిచేసిన వారికి కేంద్ర ప్రభుత్వం అందజేసే పద్మ అవార్డుకు 2024 గణతంత్ర దినోత్సవానికి వివిధ రంగంలో కృషి చేసినటువంటి అర్హులైన వారి నుండి దరఖాస్తులు కోరడమైనదని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29 లోపు అప్లోడ్ చేయాలని కోరారు. అప్లోడ్ చేసిన సమాచార కాపీని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కార్యాలయం రెండవ అంతస్తు రూమ్ నెంబర్ 201 సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడిఓసి నాకు పంపవలెనని ఆయన తెలిపారు.

యువకునిపై కేసు నమోదు

నవతెలంగాణ- మహమ్మదాబాద్

చౌదర్పల్లి పెద్ద తాండకు చెందిన ఓ యువతి,యువకుడు ఒకరికి ఒకరు ఇద్దరు ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుంటానని యువతని వచించి చివరకు మొహం చాటేశాడు. అమ్మాయి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదయ్య తెలిపారు.

ఓయువతి అదృశ్యం

మహమ్మదాబాద్ : మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన ఓయువతి శుక్రవారం గ్రామంలో జరుగుతున్న సంత కు... కుటుంబ సభ్యులతో కలసి సంత చేస్తున్న సమ యంలో కాలకృత్యాలు వెళ్లి వస్తానని చెప్పిన యువతి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదయ్య తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో కోటి 75 లక్షల నిధులతో ఎమ్మార్వో కాంప్లెక్స్ భవన నిర్మాణానికి, మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో రెండు కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, తోపాటు కొల్లా పూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను



ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందన్నారు గ్రామాల అభివృద్ధి కోసం రోడ్లు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో అనారోగ్యాల గురై చికిత్స పొందుతున్న వారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పథకం కింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పేదింటి ఆడబిడ్డల కోసం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి 30 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు, మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం, కృష్ణయ్య యాదవ్, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, గోవర్ధనగిరి ఎంపీటీసీ ఈశ్వరమ్మ, సర్పంచ్ నరసింహారెడ్డి, రఘునాథ్ రెడ్డి, విజయ్ కుమార్, చంద్రకళ, ఎంపీడీవో కథలప్ప, తాసిల్దార్ పాండు నాయక్, డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత్, ఆర్ఐ, కురుమూర్తి బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, నాయకులు మల్లయ్య, రజాక్, వేణుమాధవ్ రెడ్డి, పాల్గొన్నారు

21 రోజులు దశాబ్ది ఉత్సవాలు : కలెక్టర్

వనపర్తి : ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2వ తేదీ నుండి 21 రోజులపాటు అందరి సమన్వయంతో ఘనంగా నిర్వహించి, విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో జూన్ 2 నుండి నిర్వహించనున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం లో, పట్టణాలలో, రైతు వేదికలలో జాతీయ గీతాలాపనతో ప్రారంభించాలని ఆయన సూచించారు. రైతు వేదికలను మామిడి తోరణాలతో, పూలతో, విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించాలని ఆయన తెలిపారు. రైతు వేదికల ప్రాంగణాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖ కరపత్రాలు, బుక్ లెట్, పోస్టర్లు వంటి సామాగ్రిని తయారుచేసి, రైతులకు పంపిణీ చేసేలా చూడాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీలు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ, మత్స్యకారుల వలలతో రైతులు,



మత్స్యకారులు, మహిళలు ఊరేగింపుగా చెరువు కట్ట వద్దకు చేరుకొని ఉత్సవాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. వివిధ శాఖల పునర్ వ్యవస్థీకరణ, మెరుగైన సేవలపై, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అభివృద్ధిపై, దళిత బంధు వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జరిగిన లబ్ధి, గ్రామంలో చేపట్టిన మౌలిక వసతులపై వివరించాలని ఆయన అన్నారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు, మెరుగైన విధానాలపై ప్రస్తావించాలన్నారు. తెలంగాణ కవులు, కళాకారులతో కవి సమ్మేళనం నిర్వహించి, సాహిత్య అభిమానులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేసేలా చూడాలన్నారు. మహిళా సదస్సులు నిర్వహి ంచాలని, వైద్య రంగంలో సాధించిన ప్రగతిపై కరపత్రాలు రూపొందించాలని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలతో మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల సందర్శన నిర్వహించాలని, ఇంటింటికీ నల్లా నీరు సరఫరా అవుతున్న తీరును వివరించాలని ఆయన తెలిపారు. పిల్లలకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మామిడి తోరణాలతో అందంగా అలంకరించాలని ఆయన ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించి, అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలని సూచించారు. సాంస్కృతిక, కళాకారుల ర్యాలీ నిర్వహించాలన్నారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, డిఆర్. డి. ఓ. నరసింహులు, డి.పి.ఓ. సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి జాకిర్ హుస్సేన్, మునిసిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ- అలంపూర్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమావెంకటేష్ రెండవ వార్డు ప్రజలకు సూచించారు. శనివారం ఆమె సంతోష్ నగర్ కాలనీలోని రెండవ వార్డులో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. వడ్డేగుంత దగ్గర పైపులలో నిలిచి పోయిన మురుగునీరు వెళ్లే విధంగా కార్మికులతో శుభ్రం చేయించారు. రోడ్లను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే ఏలాంటి రోగాలను రావాని చూసించారు.

పట్టణంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రాజేష్ , శానీటరీ ఇన్స్ పెక్టర్ సామేలు, సంతోష్ నగర్ యువకులు బాలరాజు, ఆనంద్, మున్సిపల్ కార్మీకులు కుమార్, ఏసేపు తదితరులు పాల్గోన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్

నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైనా చెక్కులను హైదరా బాద్‌లో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎంపీ పోతుగంటి రాములు పంపిణీ చేశారు. చెక్కులు తీసుకున్న వారిలో లింగాల మండలం శాయిన్‌పేట గ్రామస్తుడు జే. జనార్దన్ రూ.60 వేలు, ఉప్పునుంతల మండలం, పిరట్వాన్‌పల్లి గ్రామస్తుడు వి. బుచ్చయ్య రూ. 60 వేలు, బల్మూర్ మండలం, చెన్నారం గ్రామస్తుడు వై. బాలకృష్ణారెడ్డి రూ. 60 వేలు, అయ్యవారిపల్లి గ్రామస్తుడు బి. మహేశ్ రూ. 20 వేల రూపాయల చెక్కులను ఎంపీ చేతులమీదుగా అందుకున్నారు.

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలో ఐకేపీ, వీవోఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 41వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు కే. నరసింహ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తమ నిరసనను గమనించి వీవోఏలకు సరైన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. 41 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏలకు తక్షణమే న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వీవోఏల సంఘం మండల ఉపాధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి స్వాతి, సహాయ కార్యదర్శి తిరుపతయ్య, కో-శాధికారి దేవయ్య, సభ్యులు లలిత, గంగ, మీనాక్షి, అర్జునయ్య కురుమయ్య, రాము, రాజు నాయక్, రవి పాల్గొన్నారు.

మినీ ఎస్బీఐ బ్యాంక్ ప్రారంభం

నవ తెలంగాణ- వెల్దండ

గ్రామాలలో మినీ ఎస్బీఐ బ్యాంక్ ఏర్పాటు చేయడంతో గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువయ్యాయని మినీ బ్యాంక్ స్టేట్ కో -ఆర్డినేటర్ రాజు, ఎస్బీఐ మేనేజర్ రాములు అన్నారు. మండల పరిధిలోని రాచూర్‌లో ఎస్బీఐ మినీ బ్యాంక్‌ను శనివారం వారు మహిళ సంఘ సభ్యులతో కలిసి ఎస్బీఐ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంక్ సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మినీ ఎస్బీఐ నిర్వహణ సంస్థ జిల్లా కో -ఆర్డినేటర్ హరీష్‌రెడ్డి, నిర్వహకులు రాజు, గ్రామ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్, బాలకృష్ణ, శంకర్, గ్రామస్తులు పాండు, దేవేందర్, శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి రద్దు

ధరూరు : జిల్లాలోని ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం అనివార్య కారణాలతో రద్దుచేసినట్లు కలెక్టర్ కార్యాలయానికి రావొద్దని కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపై జిల్లా అధికారులతో సమావేశం సోమవారం ఉదయం 10: గంటలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు ఎవరూ కలెక్టర్ కార్యాలయానికి రావొద్దని విజ్ఞప్తి చేశారు.

ఓటర్ జాబితా మార్పులు చేర్పులపై సమావేశం

బల్మూరు: ఓటరు జాబితా మార్పులు చేర్పులపై మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ కిష్టియనాయక్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ సమావేశం నిర్వహించారు. మండలంలోని సంబధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ వేనేపల్లి అరుణ నరసింహారావు హాజరయ్యారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు మాట్లాడుతూ.. ఫారం 6కింద 18సంవత్సరాలు నిండిన ప్రతియువతి, యువకులను నూతన ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. బీఎల్ వోలు గ్రామంలోని ఇంటిం టికీ వెళ్లి ఓట ర్‌గా నమోదు అయినారో లేదో పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సూపర్‌వైజర్లు, వివి ధ గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

నేడు చంద్రశేఖర్ ఆజాద్ విగ్రహావిష్కరణ

ఊట్కూర్: మండలంలోని బిజ్వార్‌లో ప్రముఖ స్వతంత్ర సమరయోధుని విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ విగ్రహావిష్కరణ బహిరంగసభ ప్రజా ప్రదర్శన ఆదివారం ఉంటుందని సీపీఐఎంఎల్ ప్రజాపంథా మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీం, డివిజన్ జిల్లా నాయకులు కాలేశ్వర్‌వెంకటరెడ్డి అన్నారు. శనివారం బిజ్వార్‌లోని శ్రామిక భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడు తూ.. పోటు రంగారావు సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి విగ్రహావిష్కరణ చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అభిమానులు నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

31న అలయ్ బలయ్‌ని విజయవంతం చేయాలి

కందనూలు: జిల్లా కేంద్రంలో ఇ నెల 31న జరగనున్న గిరిజన అలయ్ బలయ్‌ని విజయవంతం చేయాలని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం బీఎస్పీ జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గిరిజన అలయ్ బలయ్ గోడ పత్రికలు, కరపత్రాలు డా.ఆర్ఎస్పీ విడుదల చేశారు. బీఎస్పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డా.వెంకటేష్ నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధులు డా.సాంబశివ గౌడ్, అరుణ క్వీన్, రాష్ట్ర కార్యదర్శి కదికంటి విజయ్, రాష్ట్ర కో-శాధికారి ఎల్లన్న, చాట్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గోకారం రిజర్వాయర్ ను సందర్శించిన ఎమ్మెల్సీ

కల్వకుర్తి: చారకొండ మండల పరిధిలోని గోకారం రిజర్వాయర్ స్థలాన్ని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

పెంట్లవెల్లి :మండలానికి 10 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు పాక్స్ సొసైటీ కి రావడం జరిగిందని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 65 శాతం రాయితీ పై విత్తనాలు ఇస్తుంది ఈ విత్తనాలను పచ్చి రొట్టె ఎరువుగా వరి పొలాలకు బాగా ఉపయోగపడతాయని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. కావాల్సిన రైతులు పట్టదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు ,బ్యాంకు పుస్తకం, ఫోను నంబరు తీసుకొచ్చి ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

కల్వకుర్తి: పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ వర్ధంతిని శనివారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రధానిగా ఆయన ప్రజలకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు, కిరణ్, తోటపల్లి అనిల్ పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌పోన్ అప్పగింత

నారాయణపేట టౌన్ : మండలంలోని కోటకొండ గ్రామానికి చెందిన తిరుమలేష్ తమ విలువైన ఫోన్లు పోయాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ నూతన టెక్నాలజీ సాయంతో ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అందించారు. ఈ సందర్భంగా సీఐ రవి బాబు మాట్లాడుతూ.. ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ ద్వారా వెబ్ సైట్‌లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు సీఈఐఆర్ నూతన అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ శివ, రాము, సెల్ఫోన్ పోయిన బాధితులు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

డీఈవోగా రవీందర్ బాధ్యతలు స్వీకరణ

నారాయణపేట టౌన్: జిల్లా ఇంచార్జి డీఈవోగా రవీందర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీఆర్టియు, టిఎస్ రవీందర్‌కు జిల్లా శాఖ అధ్యక్షులు పి. నరసింహారెడ్డి పుష్పగుచ్ఛము ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. గతంలో వలె జిల్లా లో విద్యా అభివృద్ధికి పిఆర్టియు టిఎస్ సహకారం ఎల్లపుడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట, ఉట్కూర్ మండల అధ్యక్షులు ఎం.రఘువీర్, కె. శ్రీనివాస్, సక్సేనా, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీలు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని గౌరీ శంకర్ ఫర్టిలైజర్ సీడ్స్‌షాప్‌లో ప్రభుత్వ నిబంధ నలకు వ్యతిరేకంగా లూజ్ కల్తీవిత్తనాలను రైతుల అమ్ముతున్నాడని పక్కా స మా చారంతో సీఐరవిబాబు, ఎస్సై 2 చంద్రశేఖర్ గౌరీశంకర్ ఫర్టిలైజర్ దు కాణంపై దాడులు చేసి తెల్ల కందులు 76 కిలోలు, పెసర్లు 64 కిలోలు, ఎర్ర కందులు 101కిలోలు లూజ్ కల్తీ విత్తనాలను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తర లించి వ్యవసాయ అధికారి క్రాంతి ప్రదీప్‌కుమార్ పంచనామ అనంతరం నిం దితుడు మాణిక్యం రాఘవేందర్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రవిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల కు వ్యతిరేకంగా ఎవరైనా నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులను రైతులకు అమ్మిన, రవాణా చేసిన, నిల్వ ఉంచిన అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కోవడం జరుగుతుందని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు



ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్సే

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- 72వ రోజు బిజినపల్లిలో కొనసాగిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర
- ప్రస్తుత ప్రాజెక్టులు 2004 జలయజ్ఞంలో కాంగ్రెస్ డిజైన్ చేసిన ప్రాజెక్టులే
- ప్రాజెక్టుల దగ్గర బిల్డప్ ఫోటోలకు ఫోజులిస్తున్న బీఆర్ఎస్ నాయకులు
- ఐదు నెలల్లో తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ- బిజినేపల్లి

దేశానికి స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం కట్టిన, కడుతున్నా ప్రాజెక్టుల రూపకల్పన కాంగ్రెస్ పార్టీ హాయంలోనే రూపుదిద్దుకున్నాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మండలంలోని రాంరెడ్డిపల్లి నుంచి కారుకొండ గ్రామం వరకు పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర శనివారం 72వ రోజు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా ప్రాజెక్టులో సర్వం కోల్పోయిన నిర్వాసితులు కన్నీటితో తమ గోడు వెల్లబోసుకున్నారు. ప్రాజెక్టు పేరుతో భూములు, ఇండ్లు లాక్కొని సరైన పరిహారం ఇవ్వకుండానే ఖాళీ చేయించి రోడ్డు పాలు చేశారని వాపోయారు. 5 నెలల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రాజెక్టు పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికార పార్టీ నాయకులపై ప్రత్యేక దర్యాప్తు సంస్థతో విచారణ చేయించి అవినీతి సొమ్మునంతా కక్కిస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధుల అవినీతిని, అక్రమాలను ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వ నాయకులకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రిజర్వాయర్ బండ్ నిర్మాణానికి అవసరమైన నల్లమట్టిని గ్రామాల్లోని చెరువులు, కుంటల నుంచి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్న స్థానిక ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి ఈప్రాంత ప్రజలు మట్టిజనార్ధన్ రెడ్డి అని పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టు పక్కనే ఉన్న దళితులభూముల నుంచి అక్రమంగా ఎర్రమట్టిని ప్రాజెక్టుకోసం తోడేసుకొని కోట్లు కొల్లగొట్టిన గుత్తేదారులపై, వారికి వెన్నుదన్నుగా ఉన్న ఎమ్మెల్యే మర్రి, స్థానిక బీఆర్ఎస్ నాయకుల అవినీతి చిట్టాపై రాబోయే రోజుల్లో ప్రజా స్వామ్య బద్ధంగా విచారణచేయించి ప్రజా కోర్టులో దోషులుగా నిలబెడుతామన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం పై తెలంగాణ వ్యాప్తంగా సాధించిన ప్రగతిపై, జరుగుతున్న పరిణామాలపై ప్రతి ఇంట్లో, ప్రజల్లో చర్చ జరగాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులను అపాలని కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో కేసులు వేశారని తప్పుడు ప్రచారం చేస్తున్న సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులు నాగం జనార్ధన్ రెడ్డి వేసిన కేసుల వివరాలను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా నాయకుడు అర్థం రవి, ఐఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారి పర్వతాలు, జిల్లా యూత్ నాయకుడు కొడిదల రాము, మిద్దె మల్లేష్, వాల్యానాయక్, బాలరాజు, కటికే శ్రీను లేట్ల బాలస్వామి తదితరులు ఉన్నారు.



దేశం గర్వపడేలా దశాబ్ది ఉత్సవాలు..

- బీఆర్‌రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి..



నవ తెలంగాణ- వెల్దండ

దేశం గర్వించదగిన విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయ న మాట్లాడుతూ.. అణచివేతకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని కొట్లాడి సాధించు కున్న కేసీఆర్ 9ఏళ్ల పాలనలో బంగారు తెలంగాణగామార్చి సబ్బండ వర్గాల ప్రజ లకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోనే కని వీరుగని పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రపంచమే మెచ్చేలా, గర్వపడేలా రైతాంగానికి, శ్రామికవర్గాలకు, వ్యాపారులకు అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణను సాధించడంతోపాటు బంగారు తెలంగాణ చేసిన కేసీఆ ర్ రాబోవు రోజుల్లో భారత రాష్ట్ర సమితిగా దేశాన్ని పరిపాలించే దిశగా ముం దడుగులు వేయడం హర్షించదగ్గ విషయమన్నారు. వచ్చే పార్లమెంటరీ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలిచి కేసీఆర్ ప్రధానమంత్రిగా దేశానికి సుభిక్ష పాలన అందించడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు తరలి వెళ్లిన క్రీడాకారులు

నవ తెలంగాణ -కందనూలు

మారుమూల గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు క్రీడలను బలోపేతం చేసేందుకు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న చీఫ్ సీఎం కప్ పోటీలు నిర్వహించడం క్రీడాకారులకు ఎంతగానో దోహదపడుతుందని డీఈవో గోవిందరాజులు అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా పరిషత ఉన్నత పాఠశాల క్రీడ మైదానంలో రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో 11 క్రీడల్లో పాల్గొనే 21 జట్ల 143 మంది క్రీడాకారులు రెండు బస్సుల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లి సందర్భంగా డీఈవో గోవిందరాజులు, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ నటరాజులు లాంఛనంగా జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ.. పట్టుదల, చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నటరాజ్ మాట్లాడుతూ.. హైదరాబాదులో నిర్వహించే సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి 143 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, మూడు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. 11 రకాల క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు జిల్లాకు పథకాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు, ఎస్ పి సి కార్యదర్శి ప్రసాద్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు సీతారాం నాయక్, శేఖర్ బాబు, సుభాషిణి, అమరేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట టౌన్‌లో..

నారాయణపేట టౌన్ : సీఎం కప్ జిల్లా క్రీడల లో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో క్రీడలు 28-5-2023నుండి జరుగు చున్నందున రెండు ఎక్స్ప్రెస్ బస్సుల లో పంపించినట్లు జిల్లా క్రీడల అధికారి కృష్ణమాచార్య తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి కృష్ణమాచారి జండా ఊపి బస్సులను ప్రారంభిస్తూ క్రమశిక్షణతో మెలుగుతూ కసితో ఆడి సీఎం కప్ అందుకోవాలన్నారు. కార్యక్రమములో పీఈటీలు సాయినాథ్, రమణ, అనంతాసేన బాలరాజు, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిని గడపగడపకు చాటాలి

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

తెలంగాణ రాష్ట్రం సాధించిన అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత గత తొమ్మిది సంవత్సరాలుగా సాధించిన ప్రగతిని పల్లె పల్లెను ప్రజలకు వివరిస్తూ ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమా వేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లా డుతూ దశాబ్ది ఉత్సవాలలో నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని అందరూ ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ప్రభుత్వం సూచించిన క్యాలెం డర్ ప్రకారం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. జూన్ 2న అమరవీరుల త్యాగాలను గుర్తుచేస్తూ వారికి నివాళులు అర్పిస్తూ ప్రారంభమయ్యే ఉత్సవాలు జూన్ 22 అమరవీరుల సంస్మరణ సభ అమరవీరుల స్తూపం ఆవిష్కరణతో ముగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ఆధ్వర్యంలో 21 రోజులు లైటింగ్ ఏర్పాటు చేయాల న్నారు. పదినిమిషాల పాటు ప్రతి శాఖ ఉపన్యాసం ఇచ్చేలా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో చెరువు కట్ట దగ్గర సహపంక్తి భోజనం కనీసం వెయ్యి మంది నిర్వహించేలా నీటిపారుదల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి స్కిల్ సెంటర్లో కవి సమ్మేళనం ఏర్పాటు చేయాలన్నారు. పల్లె ప్రగతి ద్వారా సాధించిన విజయాలను ముందు వెనక జరిగిన అభివృద్ధి గురించి ఫ్లెక్సీలు గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేయాలన్నారు. జూన్ 18న మిషన్ భగీరథ ప్రతి ఫిల్టర్ బెల్ట్ దగ్గర భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కార్యక్రమాన్ని వీడియో రికార్డింగ్ చేయాలన్నారు. జూన్ 20న విద్యా దినోత్సవం సందర్భంగా మనఊరు -మనబడి కింద 48 పా ఠశాలల ప్రారంభోత్సవాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్, జిల్లా గ్రామీణ అభిరుద్ధి అధికారి గోపాల్ నాయక్, జాన్ సుధాకర్, సీఈవో జ్యోతి, డీపీవో మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దగ్ధమైన సామాగ్రి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని ఎదిరేపల్లి గ్రామానికి చెందిన గంగుల ఇందిరమ్మ ఇంట్లో విద్యుత్ ఘాతానికి నగదు బట్టలు వస్తు సామాగ్రి ఖాళీ బూడిద అయ్యాయి. శుక్రవారం జడ్చర్ల లో ఫంక్షన్ ఉండడంతో ఇందిరమ్మ కుటుంబ సభ్యులు వెళ్లారు. కుమారుడు అవినాష్ రెడ్డి ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. తెల్లవారుజామున అకస్మా త్తుగా మంటలు వ్యాపించడంతో బయటకు వచ్చి చుట్టుపక్కల వారికి చెప్పి వచ్చే సరికి లక్ష రూపాయల నగదు, అమ్మడానికి తెచ్చిన 1,50,000 విలువగల బట్టలు కాలిపోయాయి. అదేవిధంగా ఇంట్లో ఉన్న భూమి, బ్యాంక్ పాసుబుక్కులు, ఆధార్ కార్డ్స్ టీవీ, ఫ్యాన్, ఫ్రిడ్జ్ లు కాలిపోవడంతో పాటు ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ ఘాతానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు విద్యుత్ ఘాతాన్ని కాలిపోయిన విషయాన్ని ఎంపీపీ, గౌడ సంఘం అధ్యక్షులు నాగరాజ్ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. ఎదిరేపల్లి కి వెళ్లి జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే తాసిల్దార్‌కు సూచించారు. రెవెన్యూ అధికారులు గ్రామానికి వెళ్లి విద్యుత్ ఘాతం జరిగిన ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాల సేకరించారు. దాదాపు 5 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు తేల్చారు. బాధిత కుటుంబానికి సహాయం అందేలా చూడాలని నాయకులు గ్రామస్తులు కోరుతున్నారు.

హజ్‌యాత్రలో ప్రజల సౌభాగ్యంకోసం ప్రార్థించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన

నవ తెలంగాణ -కందనూలు

పవిత్ర హజ్‌యాత్ర కోసం నాగర్ కర్నూలు జిల్లా నుంచి వెళ్తున్న యాత్రికులు ప్రాంత ప్రజల సంక్షేమం, సౌభాగ్యంకోసం, ఈ ప్రాంతం అన్ని రంగాల్లో ముందుండాలని అల్లాతో ప్రార్థించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనా భాస్కర్‌గౌడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడ జెఎస్ గార్డెన్‌లో జిల్లాలోని హజ్‌యాత్రికులకు శిక్షణ శిబిరంతోపాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీకాల పంపిణీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ.. ముస్లింలకు హజ్‌యాత్ర ఎంతో పవిత్రమైనదని నిష్టతో కోరుకున్న కోరికలని అల్లా తీరుస్తాడని ప్రగాఢ నమ్మకం అన్నారు. ఈ ప్రాంత ప్రజల సుఖ సంతోషాలకోసం ప్రార్థించాలని కోరారు. అనంతరం టీకా శిబిరాన్ని ప్రారంభించి యాత్రికులకు టీకాలు వేస్తారు. అంతకుముందు జిల్లా హజ్‌సొసైటీ అధ్యక్షుడు షేఖ్, ఫరీద్, అహ్మద్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్‌తోపాటు కల్వకుర్తిలో హజ్‌యాత్రకోసం వెళ్తున్న వారికోసం శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హజ్‌యాత్రకు వెళ్లే వారి ఆన్లైన్ దరఖాస్తులతోపాటు దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన ధ్రువపత్రాలు ఇతర అంశాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రతి ఏడాది వలె ఈ ఏడాది దిగ్విజయంగా శిక్షణశిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.18 మందికి టీకాలు వేశారు. కౌరంపేట మదరసాకు చెందిన మౌల్వి హఫీజ్ తస్లీమ్ అన్సారీ హజ్ యాత్రికులకు శిక్షణ ఇచ్చారు. పవిత్ర హజ్ యాత్రలో అనుసరించాల్సిన అంశాలను వివరించారు. నిష్ఠతో హజ్‌యాత్ర పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం అడ్వైజరీ కమిటీ ఉపాధ్యక్షుడు యాకూబ్ బిన్ బావాజీర్, అల్హాజ్ మహమ్మద్ సాదిఖ్ పాషా, జమే మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హక్, హఫీజ్ మొహమ్మద్ మహబూబ్ అలీ, మహమ్మద్ ఇబ్రహీం, అలీం, మహమ్మద్ షంషేర్ ఖాన్, వకీల్ మౌలానా, మొహమ్మద్ మాక్సూద్,ఫాయాజ్ ఖాన్,యూసుఫ్ గిలిమి,ఏజాజ్ అహ్మద్, అబ్దుల్ షుకూర్, అబ్దుల్ హమీద్, సలీం, కౌన్సిలర్ ఇస్తాఖ్ మియ్య, జిల్లాలోని హజ్ యాత్రికులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ- కల్వకుర్తి

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మార్చాలలో శనివారం ఆయన పర్యటించారు. గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ఐక్యత ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నానని అన్నారు. అనంతరం పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కొంగళ్ల మల్లేష్ అనే విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూసుఫ్ బాబా, నిజాముద్దీన్, యాదయ్య, రామాంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ. 21 వేల విరాళం

- ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఉమామహేశ్వర క్షేత్రాంలో జరుగుతున్న నిత్యఅన్నదానానికి భక్తులు రూ. 21 వేల నూటా పదహారు రూపాయలు విరాళంగా ఇచ్చారని ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ శనివారం తెలిపారు. గంధంనారాయణ వారి ధర్మపత్ని లక్ష్మమ్మ జ్ఞాపకార్ధకంగా వారి కుమారుడు, కోడలు, గంధం శ్రీరాములు ధర్మపత్ని వెంకటలక్ష్మి, ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకొని స్వామివారి సేవలలో పాల్గొన్నారన్నారు. భక్తులకు అన్నివసతులు ఏర్పాటుచేశారని ఎలాంటి ఇబ్బంది లేకుండా రూముల సౌకర్యం పార్కింగ్ షెడ్, సీసీ కెమెరాలు ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా అభివృద్ధి చేశారని అభివృద్ధిలో భాగంగా ప్రతిరోజూ ఐదువందల నుంచి ఆరు వందలమంది భోజనం చేస్తున్నందున తమవంతు సాయంగా నిత్యఅన్నదా నానికి విరాళాన్ని ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. ఆలయ ఈవో శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోడేరు: మండల కేంద్రానికి చెందిన బాల పీరు గత మూడు రోజుల క్రితం మృతిచెందిన విషయం తెలిసిందే. అనివార్య కారణాలతో హాజరుకాలేకపోయిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆర్థిక సాయంగా రూ. 50 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ్మోహన్ రావు, ఎంపీటీసీ నరసింహ, ప్రవీణ్‌రావు, మిద్దెరామకృష్ణయ్య, పి.సురేష్, ఆదిరాజు, ఎండీ బాబు, బాలరాజుయాదవ్, శ్రీను, మహేష్ తదితరులు ఉన్నారు.

సీఎం సభా స్థలం పరిశీలన

ధరూరు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 12 న గద్వాల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ప్రారంభో త్సవం అనంతరం తెలంగాణ చౌరస్తా సమీపంలో నిర్వహించే భారీ బహిరంగ సభాస్థలాన్ని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ కౌన్సిలర్లు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దౌలు, మురళి, టీ.శ్రీను, బీఆర్ఎస్ నాయకులు కోటేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి ప్రారంభోత్సవం ఈ నెల 30కి వాయిదా

అచ్చంపేట రూరల్: అచ్చంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన వందపడకల ఆస్పత్రి ప్రారంభోత్సవం ముందుగా ప్రకటించిన 29న అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు తెలిపారు. తదుపరి ప్రారం భోత్సవం ఈ నెల 30న ఆరోగ్య శాఖ మంత్రివర్యులు హరీష్‌రావుచే ప్రారం భించనునట్లు వారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

వంగూరు : డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచన మేంకు మం డలంలోని ఉల్పరలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పండిత్ రావ్, ఉపాధ్యక్షుడు శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా కమిటీవేసి గ్రామ అధ్యక్షుడిగా గున్న మోని మల్లయ్య, అదేవిధంగా ఉపా ధ్యక్షుడిగా ముద్దమల్ల లక్ష్మణ్, మహమ్మద్‌గౌస్ ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామనాయ కులు పాండు, కృష్ణారెడ్డి, లింగమయ్య, ప్రభాకర్ రెడ్డి, ఉషన్న, వెంకటయ్య, కేశవులు, లక్మయ్య, మాడేల్, జంగయ్య పాల్గొన్నారు.

అర్హులైన దళిత జర్నలిస్టులకు దళితబంధు ఇవ్వాలి

- రాష్ట్ర అధ్యక్షుడు కాశ పోగు జాన్



నర్వ: రాష్ట్రంలో దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషిచేయాలని, అదే విధంగా దళిత జర్నలిస్టులకు మొదటి విడతలోనే దళిత బంధు పథకాన్ని అందిస్తూ, డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని శనివారం తెలంగాణ రాష్ట్ర దలిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కా శపోగు జాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. గత15 సంవత్సరాల నుంచి వివిధ పత్రికలలో దళిత జర్నలి స్టుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో మొదటి విడత లోని నియోజకవర్గంలోని దళిత జర్నలిస్టులకు యూనిట్లను కేటాయించి ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. నియోజకవర్గానికి 11వందల యూనిట్లు రావడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 139 గ్రామాలు న్నా యని, ఇప్పటికే 11గ్రామాలకు దళితబంధు కేటాయించినట్లు తెలిపారు. దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు లింగం, ఉపాధ్యక్షు డు శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు అంజనేయులు, మండల అధ్యక్షుడు మల్ల న్ కోటి శంకర్, నియోజక వర్గం అధ్యక్షుడు భాను చందర్, కథలప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

సెక్రటరీ శ్రీ జి. శ్రీనివాస్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో పీఎల్ వీల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వివిధ అంశాల పై శిక్షణ ఇచ్చారు. ఇంకా (పిల్లలకు పిల్లల స్నేహపూర్వక న్యాయ సేవలు, వారి రక్షణ, మానసిక, వికలాంగుల కు న్యాయ సేవ, పేదరిక నిర్మూలన పథకాల ప్రభావవంతమైన అమలు పథకాలు, ప్రొటెక్షన్స్అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ ట్రైబల్ రైట్స్ స్కీమ్, మాదకద్రవ్యాల దుర్వినియోగం, మాదకద్ర వ్యాల నిర్మూలన బాధితులకు చట్టపరమైన సేవలు, సీనియర్ సిటిజన్‌లకు చట్టపరమైన సేవలు, యాసిడ్ దాడుల బాధితులకు న్యాయసేవలు వాటి పథకాలు) చట్టాలు వాటి సమస్యలపై ప్యారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు.

జూన్ 15 లోపు పద్మ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడే పద్మ అవార్డుల కోసం జూన్ 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం నుంచి భారతదేశం కొత్త అడ్రస్ ఎంట్రీని పేర్కొన్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కార్యదర్శులు అందరూ తమ ఆధీనంలోని శాఖల అధిపతుల నుంచి ప్రతిపాదనలు పొందేందుకు ఏర్పాట్లు చేయాలని, నామినేషన్లు ఏవైనా ఉంటే వాటిని సూచించిన ప్రొఫార్మాలో పంపాలని తెలిపారు.